సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 26 మార్చి 2025

# ఇఫ్తార్ విందు- భలే పసందు

## ఎస్ఐ యాదయ్య





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 25

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని చింతపల్లి ఎస్సై బీనమోని యాదయ్య అన్నారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం చింతపల్లి మదరసా లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొన్నారు.ముందుగా ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ యాదయ్య మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మనుషుల మధ్య సోదరభావం, సమానత్వాన్ని పెంపొందించే పండుగే రంజాన్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల్లో సమానత్వం నింపేదుకు ఇఫ్తార్ విందులు ఎంతో దోహదపడతాయన్నారు. ఐక్యత చాటిచెప్పేందుకు దోహద పడే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో పిఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కుర్మపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎస్ కె సలీం, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. జహంగీర్, రియాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముషావర్, గోవిందు రవి కుమార్, రాధాకిషన్, యాసిన్ బాబా, చెట్లపల్లి హరిప్రసాద్, ఇబ్రహీం సాబ్, గౌస్ సాబ్, మదర్స కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన గట్టు లక్ష్మి మైసమ్మ మాత జాతర ఉత్సవాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 25

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత జాతర ఉత్సవాలు గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ మంగళవారంతో ముగిశాయి. హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి వెంట అమ్మవారి దేవాలయం నెలకొని ఉండటంతో ఎంతోమంది భక్తులు మండలంలోని ప్రముఖ రాజకీయ నాయకులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అందజేశారు. గత మూడు రోజుల నుండి ఉదయం నుండి సాయంత్రం వరకు గుడి వద్ద భక్తజనంతో ఎంతో రద్దీగా ప్రాంగణం కనబడుతుంది. అదేవిధంగా అమ్మవారికి వివిధ పూజా కార్యక్రమాలతో పాటు భజన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పలువురి ప్రముఖులకు ఆలయ కమిటీ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్ వారిని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని అందజేశారు. చివరి రోజు అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్నిసద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.**



ఇబ్రహీంపట్నం,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి 25ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూ రు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10 లక్షలకుపెంపు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాల అమలుకు రేవంత్ సర్కార్ సన్నద్ధంమైందన్నారు. రాజీవ్ యువ వికాస్ ఈ నెల నుండి వచ్చే ఏప్రిల్ 5 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రతి ఒక్కరు ఉపాధిపొందాలని శేఖర్ రెడ్డి కోరారు.

# శ్రీరామనవమి కి దేవాలయం రంగులతో ముస్తాబు



చండూర్ మార్చి 25 (సూర్య టుడే):

చండూరు మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు (లకినేనిగూడెం) గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని 06-04-2025 ఆదివారం రోజున శ్రీ సీతారామ కళ్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ సామయాదిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లను చేస్తున్నారు. దేవాలయ నిర్మాణ దాత బొక్క భీమ్ రెడ్డి-మంజుల దంపతుల సహకారంతో దేవాలయానికి తిరిగి నూతనంగా రంగులు వేసి స్వామివారి కళ్యాణానికి ముస్తాబు చేస్తున్నారు.

# వేసవి దుక్కులే.. పంటకు ఆరోగ్యం

**జిల్లా వ్యవసాయ అధికారి బి నరసింహారావు**

**పంట మార్పిడి తప్పనిసరి**

**చౌదర్పల్లి రైతు వేదికలో సమావేశం**



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 25):. వ్యవసాయ రంగంలో రైతులు వేసవిలో దుక్కులు దున్నితేనే పంటకు ఆరోగ్యకరమని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలో చౌదర్పల్లి గ్రామం రైతువేదికలు వ్యవసాయ అధికారులతో పాటు రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భూమిని లోతుగా దుక్కి దున్నడం వలన భూ పరిరక్షణ ఆధారంగా సేద్యానికి ఎరువులు వాడటం, పశువుల పెంట, పచ్చి పెడ, ఎరువులు వాడకం విత్తనాలు శుద్ధిగా మారి మొక్కలు పెరుగుదలకు దోహదపడుతాయి. ప్రతి ఏటా పంట మార్పిడి తప్పనిసరి అని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి హరినాథ్, మండల వ్యవసాయ అధికారి రవినాథ్, వ్యవసాయ విస్తరణాధికారి జి రాధమ్మ, ఈ వసంతం, ఎం రమేష్, ఎస్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# వాలీబాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులునేనావత్ కిషన్ నాయక్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 25

కొండ మల్లేపల్లి పట్టణం కేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు . క్రీడాకారులకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటయాని అన్నారు . టోర్నమెంట్ నిర్వాహకులు నేనావత్ కిషన్ నాయక్ కి శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమం లో నాయకులూ ఇస్లావత్ అభిషేక్ , నేనావత్ రమేష్ నాయక్ , లక్ష్మణ్ నాయక్ , లతీఫ్, హబీబ్ , అభిరూబ్ , అఖిల్ మరియు టోర్నమెంట్ నిర్వాహకులు ,క్రీడాకారులు తదితరులు ఉన్నారు .

# ఉమ్మడి పి. ఏ. పల్లి మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్




టఉమ్మడి ఊపి.ఏ.పల్లి మండల కేంద్రం సాయి సూర్య న్యూస్ మార్చ్25ఉమ్మడి పి. ఏ. పల్లి మండల స్థాయి కబడ్డీటోర్న మెంట్ క్రీడ ప్రారంబి చడినికి గౌరవ నీయులు ఎస్ ఐ డి.నరసిం హులుసార్ మర్యాద పూర్వకంగాకలిసి టోర్నమెంట్ కరవత్రాన్ని అందించిన అంగడిపేట యువకులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు . క్రీడాకారులకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటయాని అన్నారు

# చెరువు తూములోచనిపోయిన చేపలను తొలగించాలి.





తుర్కయంజాల్-సూర్య టుడే:తుర్కయంజాల్ మాసబ్ చెరువు తూములో చేపలు మృతి చెందడం తో శ్రీరంగపురం కాలనీ, సాయి నాథ్ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు కమీషనర్ అమరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.వెంటనే కమిషనర్ స్పందించి తూములో చనిపోయిన చేపలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో బొక్క వంశీధర్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, మల్లా రెడ్డి, పరమేష్, పున్న శ్రీనివాస్ నిరంజన్ పాల్గొన్నారు.

# మహిళా రైతులకు 50శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు

**చింతపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి.**



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 25 వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పై సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ పథకం ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేసేందుకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రావణకుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో రాయితీపై 20 యూనిట్లు కేటాయించడం జరిగిందని వారన్నారు. అందులో బ్యాటరీ స్ప్రేయర్ల 6, తైవాన్ స్ప్రేయర్లు 6, రోటవేటర్లు3, ట్రాక్టర్ కు సంబంధించిన పనిముట్లు కల్టివేటర్, ఎంబి ప్లగ్, కేజీవిల్, సీడ్ డ్రిల్ ఇవ్వనున్నారన్నారు. ఈ రాయితీని పొందేందుకు మహిళా రైతు పేరు మీద పాసుబుక్కు కలిగి భూమి నామోదయి ఉండాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధృవపత్రాలు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, అప్లికేషన్ ఫారం, ట్రాక్టర్ ఆర్ సి, దరఖాస్తు దారాలు యొక్క మూడు పాస్ ఫోటోలు అప్లికేషన్ ఫారం నింపి అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు ఆసక్తిగల మహిళా రైతులు మీ క్లస్టర్ ఏ ఈ ఓ ను సంప్రదించాలని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# హెూం మంత్రి పదవి అంటే ఇష్టం - ఎమ్మెల్యే



చండూరు మార్చి 25 (సూర్య టుడే):హెూం మంత్రి పదవి అంటే ఇష్టం అనే అంశంపై క్లారిటీ ఇచ్చారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి మంత్రి పదవి ఇవ్వాలి, ఎవరెవరికి ఏ శాఖ కేటాయించాలనే విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అవుతుందని.. ఈరోజు అసెంబ్లీలో కొంతమంది మీడియా మిత్రులు ఎవరెవరికి మంత్రి పదవులు వస్తాయి. శాఖల కేటాయింపు ఎలా ఉంటుందని విషయంలో చిట్ చాట్ చేసిన సందర్భంలో చెప్పడం జరిగింది. మా కార్యకర్తలు అభిమానులు నాకు హెూం శాఖ మంత్రి అయితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారని, అంతేతప్ప నాకు హెూం శాఖ ఇవ్వాలి. హెూం మంత్రి అయితేనే బాగుంటుంది అనే విషయాలు మీడియా మిత్రుల వద్ద చర్చకు రాలేదు.. మంత్రి పదవులు ఇచ్చే విషయంలో శాఖల కేటాయింపు విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్... అధిష్టానం నన్ను గుర్తించి మంత్రివర్గంలో చోటు కల్పించి ఏ శాఖ అప్పగించినా బాధ్యతాయుతంగా పనిచేసి ఇటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి, అటు ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి అహర్నిశలు పాటుపడుతూనే ఉంటా అని అన్నారు.

